సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
గురువారం 26 ఫిబ్రవరి 2026 పేజీలు 8






# సజావుగా.. ఇంటర్ పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 23వ తేదీన ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయి. పరీక్షల మొదటి రోజు నుంచే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని, ఉత్సాహంగా పరీక్షలు రాస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులు సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిగతా 2లో



## తారకరామ ఎత్తిపోతల పథకానికి నిధులు విడుదల చేయాలి

### రూ.4.05 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు

### అసెంబ్లీలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు విజ్ఞప్తి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మెట్ట ప్రాంతమైన మైలవరం నియోజకవర్గానికి సాగునీటి వరప్రదాయిని తారకరామ ఎత్తిపోతల పథకం నిర్వహణకు తక్షణమే నిధులు విడుదల చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ పరిధిలోని జి.కొండూరు, మైలవరం, విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు అప్పట్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరుతో తారకరామా ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. 1988లో 'తారకరామ'కు శ్రీకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూడవ జోన్ పరిధిలో మైలవరం ప్రాంతం చివరలో ఉన్న కారణంగా ఆయకట్టుకు సకాలంలో సాగునీటి సరఫరా విడుదల కాక అప్పటి జలవనరుల శాఖ మంత్రి కెఈ కృష్ణమూర్తి, జిల్లా మంత్రి వసంత నాగేశ్వరరావు చొరవతో తారకరామ ఎత్తిపోతల పథకానికి 1988లో శ్రీకారం చుట్టారని అన్నారు. 13,800 ఎకరాలకు సాగునీరు. కృష్ణాజలాలను తారకరామ ఎత్తిపోతల పథకంలోని పంపింగ్ స్కీం మోటర్లతో కుడి, ఎడమ కాలువలకు ఎత్తిపోయడం ద్వారా 56 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో పథకానికి రూపకల్పన చేశారన్నారు. దీన్ని 13,800 ఎకరాలకు పరిమితం చేసి, 6 లిఫ్ట్ ఇరిగేషన్లతో 14 మోటార్లతో మిగతా 2లో...



మంత్రి నారా లోకేష్
నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే యార్లగడ్డ విన్నపం

మిగతా 2లో



## ఇంటర్న్‌షిప్ వ్యవస్థను బలోపేతం చేస్తా

**గన్నవరం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి ఇంటర్న్‌షిప్ అవకాశాల ప్రాముఖ్యతను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీలో వివరించారు. గతంలో తాను కేడీసీసీ బ్యాంకులో 120 మందికి ఇంటర్న్‌షిప్ ఇప్పించగా, వారిలో 40 మందికి హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు ఇస్తే విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని కోరారు. అలాగే, గన్నవరం నియోజకవర్గంలోని కేసరపల్లి 2

## పరీక్షలకు ఒక గంట ముందే హాజరు కావాలి

గురుకుల ప్రవేశానికి మార్చి 1న ప్రవేశ పరీక్షలు

వివరాలు లోపలి పేజీల్లో



26 నుంచి కూచిపూడిలో నాట్యోత్సవాలు 6

## మార్చి 10న కొనుగోలు, అమ్మకం దారుల సమ్మేళనం



వివరాలు 8లో...

(మొదటిపేజీ తరువాయి)

## సజావుగా ఇంటర్ పరీక్షలు



పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల మేరకు జరుగుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సరైన విధంగా హాజరు నమోదు, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా హాళ్లలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాయడానికి తగిన డెస్కులు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, ఫస్ట్ ఎయిడ్ వంటి ఏర్పాట్లు ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా 36,928 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,980 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 76,908 మంది విద్యార్థులకు 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గం. నుంచి మ ధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు జరుగుతున్నాయి. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకరరావు పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తూ సజావుగా జరిగేలా చూస్తున్నారు.

### తారకరామ ఎత్తిపోతల పథకానికి నిధులు విడుదల చేయాలి

ప్రారంభించగా కాలక్రమేణా తాజాగా రైతులకు సాగునీరు అందించలేని దుస్థితికి వచ్చిందన్నారు. మెట్టప్రాంత రైతులందరూ ఈ పథకం పైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారన్నారు.రూ.75 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు.2019లో తను శాసనసభ్యునిగా ఉండి రైతుల అవస్థలు చూసి అప్పటికప్పుడు రూ.75లక్షలతో తాత్కాలికంగా మరమ్మతు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన బిల్లులు ఇవ్వాలని కూడా అప్పట్లో జగన్మోహన్ రెడ్డికి విన్నవించినా బిల్లులు ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025 ఫిబ్రవరిలో బిల్లులు చెల్లించారని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు నిరుపయోగంగా మారిన పథకం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తారకరామా ఎత్తిపోతల పథకం నిర్వహణకు నిధులు విడుదల చేయని కారణంగా క్రమేపి పథకం రైతులకు నిరుపయోగంగా మారిందన్నారు. కేవలం నాలుగైదు మోటార్లు మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయన్నారు. దీన్ని పూర్తిగా అభివృద్ధి చేసి తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు రూ.4.05 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపారని అన్నారు. దీనికి ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని కోరారు. భూసేకరణ చేసి పథకాన్ని కొనసాగించాలి. ఇదే పథకం కింద గన్నవరం వరకు సాగునీటిని సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో అప్పటి శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ కాలువగా రైతులు నామకరణం చేసుకుని పిలుచుకునే కాలువ కూడా విజయవాడ రూరల్ మండలం పరిధిలోని కొత్తూరు తాడేపల్లి వరకు ఏర్పాటుచేసి అక్కడ అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. భారీగా వర్షాలు పడితే ఈ కాలువ పరిసరాల్లో పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. భూసేకరణ చేసి ఈ కాలువ కూడా చివర వరకు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కోరారు.

### ఇంటర్న్‌షిప్ వ్యవస్థను బలోపేతం చేస్తా

సెక్రటేరియట్ భవనంలో హెచ్‌సీఎల్ సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సర్వీస్ నౌ వంటి ఫ్యూచరిస్టిక్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, దీనిని మార్చి 30న మంత్రి లోకేష్ ప్రారంభించాలని ఆహ్వానించారు. కృష్ణా జిల్లాను తిరిగి పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు మల్లవల్లి వంటి ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రోత్సహించాలని, సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజెక్ట్ అయిన 'సీ-డాక్' కేంద్రాన్ని గన్నవరంలో ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రంలో విద్యార్థుల కోసం ఒక సమగ్రమైన ఇంటర్న్‌షిప్ విధానాన్ని రూపొందించేందుకు యార్లగడ్డ నాయకత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. తాను కూడా గతంలో విదేశాల్లో ఇంటర్న్‌షిప్‌లు చేయడం వల్ల ఎంతో ప్రయోజనం పొందానని, అయితే కేవలం జీవో ఇస్తే సరిపోదని, విద్యార్థులకు సరైన గైడెన్స్, మానిటరింగ్ ఉండాలని అభిప్రాయపడ్డారు. ఒక సమగ్రమైన, సమర్థవంతమైన ఇంటర్న్‌షిప్ విధానాన్ని రూపొందించడానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వంలో వివిధ ప్రాంతాల నుంచి మరో నలుగురు సభ్యులను ఈ కమిటీలో చేర్చి, వారు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా రాష్ట్రంలో ఇంటర్న్‌షిప్ వ్యవస్థను బలోపేతం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కమిటీ ఇచ్చే సూచనలు, ఫీడ్ బ్యాక్ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు మేలు చేకూరేలా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను బలోపేతం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# పురమిత్ర యాప్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పన్నులు సులభంగా చెల్లించేందుకు, ప్రజల సమస్యలను తీర్చేందుకు రూపొందించిన ప్రత్యేక యాప్- "పురమిత్ర" ద్వారా ఇంటి వద్దనే ఉంటూ ప్రజలు తమ సమస్యను అధికారులకు తెలియ చేయవచ్చని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో పురమిత్ర యాప్ పై ప్రజలందరికీ తెలియజేయాలని, వారికి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల సమస్యలను ఇంటి వద్దనే ఉంటూ యాప్ ద్వారా అధికారులకు తెలియజేయవచ్చని, అధికారులు వెంటనే స్పందించి ఆ సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని, అంతేకాకుండా ఇంటి వద్దనే ఉంటూ వారు పన్ను చెల్లింపులకు ఈ యాప్ ని వినియోగించవచ్చని ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చున్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫోటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీధి దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్థితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్, వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## విధుల్లోకి సహకార సంఘ ఉద్యోగులు



**మొవ్వ మేజర్ న్యూస్:** వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత 74 రోజుల నుంచి విధులు బహిష్కరించి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేసిన సహకార ఉద్యోగులు ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో బుధవారం సహకార సంఘ ఉద్యోగులు విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల జేఏసీ కన్వీనర్ పింగళి వెంకట రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో వేతన సవరణ అమలు చేసేవరకు 20% ఐ.ఆర్ మంజూరు చేయడమైనదని, రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘ ఉద్యోగులకు5 లక్షలు ఆరో గ్యాభీమా మంజూరు చేయడమైనదని, సహకార సంఘ ఉద్యోగులకు గ్రాట్యుటిని రెండు లక్షల నుండి నాలుగు లక్షలకు పెంపుదల చేయుచు మంజూరు చేయడమైనదని, 2019 తర్వాత సహకార సంఘాల్లోజరిగిన నియామకాలపై కమిటీ ద్వారా తాగున్యాయం చేస్తామని హామీ సహకార శాఖ మంత్రి ఇచ్చారన్నారు. పదవీవిరమణ 62 సంవత్సరాలకు పెంపుదల కమిటీ ద్వారా నిర్ణయం తీసుకుంటామని, సిబ్బంది జీతబత్యాలను డ్యూటీ ప ద్దులనుండి తొలగించుటకు కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగుల సమస్యలపై సహకార శాఖ మంత్రివర్యులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కొన్ని సమస్యలు పరిష్కరించి మరికొన్ని సమస్యలను కమిటీ ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రాష్ట్ర జేఏసీ సమ్మె విరమించాలని నిర్ణయించినందునవారి పిలుపు మేరకు ఉద్యోగులందరు విధులకు హాజర కావలసిని నిర్ణయించడం జరిగిందని దీంతో ఉద్యోగులందరూ విధులకు హాజరయ్యారని తెలిపారు.జేఏసీ పిలుపుమేరకు ఉద్యోగులందరు 74 రోజులు వివిధ దశల్లో చేసిన ఆందోళన కార్యక్రమాలకు సహకరించిన ఉద్యోగులందరికిరమణారావు ధన్యవాదాలు తెలిపారు.



### ఆర్థిక సహాయం అందజేత

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చీమలపాడు గ్రామా పి ఏ సి ఎస్ సంఘ సభ్యుడైన పూలపాటి వెంకట సుబ్బారావు అనారోగ్యం కారణంగా మృతి చెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం కంభంపాడుకే డి సి సి బ్యాంక్, చీమలపాడు పీఏసీఎస్ సహకారంతో మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు సంఘ అధ్యక్షులు బెజవాడ శంకరరావుచేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు గోపాలరావు, జరపాల బాలునాయక్, మండల పార్టీ అధ్యక్షులు భూక్యా పిక్షనాయక్, గ్రామ పార్టీ పెద్దలు కొండేపాటి సుబ్బారావు, బాణావతు భీమ, జంగాస్టాలిన్, షేక్ కరిముల్లా, షేక్ ఆదం షరీఫ్, సీఈవో వెలుగు కుటుంబరావు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి.. తెలుగుదేశం పార్టీ విస్తరణే లక్ష్యం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి తెలుగుదేశం పార్టీ విస్తరణే మా ప్రధాన లక్ష్యం" అని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ స్పష్టం చేశారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గొల్లపూడిలో నిర్మాణం చేయనున్న ఎన్టీఆర్ జిల్లా నూతన టీడీపీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టి బాబు ఇతర టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. త్వరలో శుభముహూర్తంలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. స్థలాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, భవన రూపకల్పన, విభాగాల వారీ కార్యాలయ గదులు, సమావేశ మందిరం, మీడియా సెంటర్, శిక్షణ హాల్, డిజిటల్ కమ్యూనికేషన్ విభాగం, కార్యకర్తల కోసం ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక సాంకేతిక వసతులతో, పారదర్శకతకు ప్రతీకగా నిలిచే విధంగా కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం కేవలం భవనం మాత్రమే కాకుండాపార్టీ కార్యకలాపాలకు శక్తివంతమైన కేంద్రంగా, కార్యకర్తలకు మార్గదర్శక వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయ కేంద్రముగా నిలిచేల నిర్మాణం చేస్తామన్నారు. టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత ప్రతిష్టను సంపాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం, పరిపాలనా దక్షత, ప్రజలతో ఉన్న అనుబంధం ఆమెకు బలమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ విస్తరణ, యువతకు బాధ్యతల అప్పగింత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడం, సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం జిల్లా నడిబొడ్డున కార్యాలయం ఉండటం వల్ల అన్ని నియోజకవర్గాల ప్రజలకు, నాయకులకు సులభంగా చేరుకునే అవకాశముంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ, ప్రజల అభిప్రాయాల సేకరణ, సమస్యలపై సమర్థవంతమైన స్పందనకు ఈ కార్యాలయం కేంద్రబిందువుగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి టీడీపీ ప్రెసిడెంట్ నూతలపాటి నారద, రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మశేఖర్, విజయవాడ మార్కెట్ చైర్మన్ నర్రా వాసు, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను నాయక్, టీడీపీ నాయకులు బొర్రా తిరుపతిరావు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ లతో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు విజయవంతం చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణమాట్లాడుతూ, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని జనసేన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 26వ తేదీ నుండి సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని మచిలీపట్నం నియోజకవర్గంలోని 34 పంచాయతీలు 50 డివిజన్లో పండుగ వాతావరణం లో జనసేన పార్టీ శ్రేణులు నిర్వహించాలని పేర్కొన్నారు. నియోజవర్గానికి 75 నుండి 100 మంది సాధకులను నియమించినట్లు వివరించారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మచిలీపట్నం నియోజకవర్గంలో కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ బలోపేతం కోసం పనిచేసేవారిని ఉద్యమ, సాధక్, ప్రదాతలుగా వర్గీకరించినట్లు తెలిపారు. పార్టీ తొలి సభ్యత్వం పవన్ కళ్యాణ్ స్వీకరించి రెండు కోట్ల రూపాయలను కార్యకర్తల కోసం విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు ఉద్యమి సభ్యత్వ నమోదు 400రూ గా నిర్ణయించినట్లు బండి రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, మండల పార్టీ అధ్యక్షులు గళ్ళాతిమోతి, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, యూత్ అధ్యక్షులు కూనపరెడ్డి ప్రసాద్, నీటి సంఘ అధ్యక్షులుశాయన శివయ్య డివిజన్ ఇన్చార్జులు పినిశెట్టి వేణు, చలమల శెట్టి రమేష్, తోటరాజేష్, మంత్రి పృద్వి, కొల్లపల్లి గణేష్ జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



## తడి,పొడి చెత్త పై అవగాహన కలిగి ఉండాలి

### అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చిన్నతనం నుండి విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వాడక నిషేధంపై అవగాహన కల్పిస్తూ, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ గోపాల్ రావు అన్నారు. 45వ డివిజన్‌లో గల నారాయణ స్కూల్‌లో విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ నిషేధం పై బుధవారం నగరపాలక సంస్థ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గోపాల్ రావు మాట్లాడుతూతడి, పొడి, హానికరమైన వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ చెత్తను ఇంటి వద్ద వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించి, విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్ మాట్లాడుతూ తడి,పొడి చెత్తలు విడివిడిగా శానిటేషన్ సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. సిబ్బంది చెత్తను తీసుకు వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రవర్తిస్తే, ఆరోగ్యవంతమైన సమాజం రూపొందుతుందన్నారు. కార్పొరేషన్ ఇన్చార్జి శానిటేషన్ ఇన్స్పెక్టర్, శివ ప్రసాద్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్, ఏ. మహేశ్వరరావు, శానిటేషన్ సెక్రటరీ, మాచవరపు మానస, పర్యావరణ కార్యదర్శులు, సిబ్బంది, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన రహదారులు ఎలా ఉన్నాయి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నూతనంగా నిర్మించిన రహదారులు ఎలా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజాస్పందన తెలుసుకున్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లు గ్రామపంచాయతీ పరిధిలో ఉప్పలూరు నుండి మద్దూరు వరకు 3.50 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేసిన 4.2 కిలోమీటర్ల బి.టి. రహదారిని పరిశీలించి రహదారి ఎలా ఉంది గతంలో ఎలా ఉంది సరిగా నిర్మించారా లేదా ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని చుట్టుపక్కల గల ప్రజల అభిప్రాయలను అడిగి తెలుసుకున్నారు. గతంలో సరైన రహదారి లేక 12 సంవత్సరాలుగా ఇబ్బందులు పడేవారమని, ప్రస్తుతం నూతన రహదారి నిర్మాణం వలన ప్రజలకు చాలా ప్రయోజనం చేకూరిందని, రహదారి చాలా బాగుందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కంకిపాడు.కేసరపల్లి రహదారి మార్గంలో 8 లక్షల రూపాయల వ్యయంతో పూడ్చిన గుంతల రహదారిని కూడా పరిశీలించారు. సమీప ప్రాంతంలోని ప్రజల అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతా సజావుగా ఉందని ప్రజలు కలెక్టర్కు వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రహదారులు భవనాల శాఖ ఉయ్యూరు డిఈఈ బలరాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సంక్షేమానికి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు హర్షనీయం

### డాక్టర్ బి.ఆర్ ఆంజనేయులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామీణ వైద్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉండడం, ఆనందదాయకంగా ఉందని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణ వైద్యులు గ్రామీణ వైద్యులుగా పిలవబడుతున్న ఆర్.ఎం.పి., పి.ఎం.పి లు గత 50 సంవత్సరముల నుండి గ్రామాలలో మురికివాడలలో, ఏజెన్సీ ఏరియాలలో అలాగే ఆమ్లెట్స్, మారుమూల ప్రాంతాల్లో కొన్ని దశాబ్దాలుగా ప్రాథమిక వైద్యం చేస్తూ గుర్తింపు కొరకు ఎదురుచూపులు చూస్తున్న తరుణంలో ఈ శుభవార్త ప్రకటించడం పట్ల కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నుండి ఆసరా, ఆయా సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రులలో 2008లో అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వంలో జీవో నెంబర్ 429 అమలు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా రూపొందించి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో 1000 గంటల పారామెడికల్ ట్రైనింగ్ ఇచ్చి పూర్తిస్థాయిలో 200 వ్యాధులకు చికిత్స అందించడం జరిగిందన్నారు. సుమారు 175 మంది కి 210 చలానాతో శిక్షణ ఇచ్చినారన్నారు. ఆ తర్వాత ఆ ప్రభుత్వం మధ్యలో నిలుపుదల చేసిందన్నారు. 2014 లో తెలుగుదేశం ప్రభుత్వం జీవో465 అమలు చేసినారన్నారు. అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదన్నారు. గత సంవత్సరం స్వరగా కూటమి ప్రభుత్వం అన్ని శాఖలకు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత శాఖ మాత్యులు విద్యా శాఖ మంత్రి అయిన లోకేష్ కి గ్రామీణ వైద్యుల సంక్షేమం కొరకే రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కూడా తమ గోడు చెప్పుకొని అర్జీ ఇచ్చామన్నారు. ఇంకా గుర్తింపు కలిగిన సంఘాలను కూడా కలుపుకుని వెళ్ళగా ప్రభుత్వం ఏపీఆర్జేఏసీ అధ్యక్షులుగా టీడీ జనార్దన్ ని గౌరవ సలహాదారులుగా లంకా ప్రసాద్ రావు ని వివిధ సంఘాల నాయకులను ఎన్నుకొని కార్యక్రమాన్ని కార్యరూపం దాల్చడం లో అసోసియేషన్ల కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధ్యక్షులు కొండిశెట్టి



సురేష్ బాబు, ఆర్.ఎం.పి పిఎంపీ జాతీయ పార్టీ జేఏసీ అధ్యక్షులు బిఆర్ ఆంజనేయులు ఉన్నారు. వీరందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గుర్తింపు కలిగిన వివిధ అసోసియేషన్ లను కూడా కలుపుకుని వెళ్లే దోరణిలో జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పార్టీ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున తాము కూటమి ప్రభుత్వం కు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

## రూ. 583 కోట్ల చెల్లింపుతో నమ్మకాన్ని నొక్కిచెప్పిన ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్

IDFC FIRST Bank

**విజయవాడ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** చండీగఢ్ లోని తమ శాఖలలో ఒకదానిలో హర్యానా ప్రభుత్వ విభాగాలకు చెందిన కొన్ని ఖాతాలకు సంబంధించిన సంఘటనలకు సంబంధించి ఇటీవల వెల్లడించిన విషయాలను సూచిస్తూ చేపట్టిన చర్యలను గురించి ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ ప్రస్తావించింది. నకిలీ పత్రాలు, చెల్లింపు సూచనలను క్లియర్ చేయడంలో బ్రాంచ్‌లోని కొంతమంది ఉద్యోగులు మోసపూరితంగా వ్యవహరించారని, బహుశా బాహ్య పార్టీలతో కుమ్మక్కై ఉండవచ్చని ప్రాథమిక పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ అంశం ప్రస్తుతం సంబంధిత అధికారుల దర్యాప్తులో ఉంది. దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, హర్యానా ప్రభుత్వ సంబంధిత విభాగాలు క్లెయిమ్ చేసిన రూ. 583 కోట్ల విలువైన అసలు, వడ్డీని బ్యాంక్ వెంటనే 100 శాతం చెల్లించింది. ఏవైనా తదుపరి క్లెయిమ్‌లు లేదా సవరణలను బట్టి తుది మొత్తం మారవచ్చు. ఈ అంశాన్ని పరిష్కరించడంలో బ్యాంక్ సూత్రప్రాయమైన విధానం, సత్వర చర్య, వృత్తిపరమైన ప్రవర్తనకు హర్యానా ప్రభుత్వంలోని సంబంధిత విభాగాలు కృతజ్ఞతలు తెలిపి, ప్రశంసించాయి. హర్యానా ప్రభుత్వం, చట్ట అమలు సంస్థల పూర్తి మద్దతుతో ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ మోసానికి పాల్పడినవారిపై పోరాడి వారిని న్యాయ స్థానాల ముందు నిలబెట్టడానికి ధృడంగా నిశ్చయించుకుంది.

## 28న మీ జీ తెలుగులో, జీ5లోనూ అందుబాటులో! మన శంకర వరప్రసాద్ గారు




**విజయవాడ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మన శంకర వరప్రసాద్ గారు మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హై-ఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ థియేట్రికల్ రన్‌లో భారీ వసూళ్లు సాధించి, విస్తృత ప్రశంసలు అందుకుంది. మన శంకర వరప్రసాద్ గారు గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28, శనివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన మన శంకర వరప్రసాద్ గారు ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం జీ5(జుజు5) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారు. మెగాస్టార్ చిరంజీవి శంకర వరప్రసాద్ పాత్రలో కనిపించగా, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కెథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. భీమ్స్ సెసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్‌తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారింది. హృదయస్పర్శక కుటుంబ భావాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆత్మీయ ప్రదర్శనలతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా నిలిచింది. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి ప్రేక్షకాదరణను మరింతగా చాటుకుంది. మెగా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వరప్రసాద్ గారు సినిమాని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసేయండి...

## కనకమ్మ చిత్రపటానికి కూటమి నాయకులు నివాళి



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్‌లో యర్రంశెట్టి కనకమ్మ ఇటీవల మృతిచెందగా బుధవారం జరిగిన పెదకర్మ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, ఎమ్మెల్యే కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, జనసేన పార్టీ నాయకుడు శ్రీకాంత్, కూటమి పార్టీలకు చెందిన పలువురు పాల్గొన్నారు.



## విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి భూమి విరాళం

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరి మండల పరిధిలోని రొయ్యూరు గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి గ్రామానికి చెందిన తోట నగేష్-గీత దంపతులు తమ స్వంత స్థలం 5.50 సెంట్లు విరాళంగా అందించారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చొరవతో రొయ్యూరు గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి 36 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. అయితే ఈ భవన నిర్మాణానికి స్థలం లేకపోవడంతో నగేష్ – గీత దంపతులు ముందుకు వచ్చి తమ స్థలాన్ని అందజేశారు. కంకిపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి సంబంధిత పత్రాలను గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే కుమార్ రాజాకు, స్థల దాతలు తోట నగేష్ – గీత దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్యాన్సర్ తొలినాళ్ళలో గుర్తిస్తే నివారణ సులభం



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధిని తొలినాళ్లలో గుర్తించడం ద్వారా సులభంగా నివారణ చేయవచ్చునని బసవతారకం రెండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి (హైదరాబాద్) హెచ్.ఓ.డి కృష్ణ ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని హనుమంతపురం (గడ్డిపాడు) గ్రామం కమ్యూనిటీ హాలులో బుధవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబురావు పర్యవేక్షణలో ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శ్రావణకుమారి, డాక్టర్ మన్విత, డాక్టర్ శరత్ కుమార్, నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లు పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లిపర బాబి, చాట్ల రమేష్, యెండూరి పిచ్చేశ్వరరావులతో పాటు పలువురు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి కొత్తపాలెంలో నాంచారమ్మ గ్రామోత్సవం



**కోడూరు మేజర్ న్యూస్ :** విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా చిన్న అమ్మవారి బ్రహ్మోత్సవం ఉత్సాహంగా సాగుతోంది. కుమ్మరిపాలెంలో బ్రహ్మోత్సవం ముగించుకుని అమ్మవారు వి కొత్తపాలెం చేరుకున్నట్లు ఆలయ చైర్మన్ సూర్య నరసింహారావు తెలిపారు. ఈ గ్రామోత్సవం నేటి నుంచి మార్చి ఒకటో తేదీ వరకు ఐదు రోజులపాటు వి కొత్తపాలెం గ్రామంలో అత్యంత వైభవంగా కొనసాగుతుంది. జాతర ఏర్పాట్లు పక్కాగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

### స్వచ్ఛంద సంస్థల సహకారంతో..

## సౌకర్యాల కల్పన శుభ పరిణామం



**మోపిదేవి మేజర్ న్యూస్:** స్వచ్ఛంద సంస్థల సహకారంతో సౌకర్యాల కల్పన శుభ పరిణామం అని ముప్పిరిశెట్టి హరిహరనాథ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మెరకనపల్లిలో దాతల సహకారంతో నిర్మిస్తున్న నూతన స్మశాన వాటికను తహసీల్దార్ పరిశీలించారు. పీఏసీఎస్ చైర్మన్ య ర్రంశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దిశాని ర్దేశంతో దాతల సహకారంతో చేస్తున్న పనులు వివరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ కేబీఎన్ కాలేజీ ఏఓ వంగల నారాయణరావు, మోపిదేవి ఉపసర్పంచ్ కోనేరు సుందర్ సింగ్ సహకారంతో కొనుగోలు చేసిన స్థలంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ట్రాన్స్ మీడియా సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సొసైటీ చైర్మన్ యలవర్తి చిన్నా, డైరెక్టర్ కర్రా వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అంబటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రెండవ రోజు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవాలు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడంకి గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా బుధవారం రెండవ రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం మంగళవాయిద్యాల నడుమ వేద పారాయణంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం యంత్రానుష్ఠానము, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, నిత్యవిధులు, సోమనాథ పూజ, యాగీశీ యాగేశ్వర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తృతీయ కాల యాగశాలార్చన, నిత్యహోమములు అనంతరం ప్రతిష్ఠాపన మూర్తులకు జలాధివాసము, క్షీరాదివాసము నిర్వహించగా గ్రామ ప్రజలు 108 బిందెలతో నీళ్లు, ఆవు పాలు, ఆవుపెరుగు తీసుకువచ్చి భక్తితో పూజలలో పాల్గొన్నారు. అనంతరం పంచగవ్యాధివాసము, అధివాసాంగ హోమములు, నీరాజన, మంత్రపుష్పములు, మహాదాశీర్వచనము నిర్వహించిన వేద పండితులు తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. బ్రహ్మశ్రీ కుందుర్తి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మహోత్సవ వేదక్రతువు కొనసాగుతోంది. సాయంత్రం సాయంసంధ్య పూజలు ప్రారంభమై వేద పారాయణం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, నిత్యవిధులు, సోమనాథ పూజ, యాగీశ యాగేశ్వర పూజ, చతుర్థకాల యాగశాలార్చన, సాయ మౌపాసన నిత్యహోమములు కొనసాగాయి. అనంతరం ప్రతిష్ఠాపన మూర్తులకు ధాన్యా ధివాసము నిర్వహించగా గ్రామ ప్రజలు వడ్లు సమర్పిం చారు. అలాగే పంచశయ్యాధివాసము, వస్త్రాధివాసము, పుష్పాధివాసము, శయ్యాధివాసము కార్యక్రమాల్లో భక్తులు పెసలు, మినుములు, తెల్ల నువ్వులు, ఆవాలు, వస్త్రాలు, పుష్పాలు సమర్పించారు. నిద్రాకుంభ స్థాపన, చతుర్వేద స్వస్తి, దర్బారు సేవ, అధివాసాంగ హోమములు, నీరాజన మంత్రపుష్పములు అనంతరం తీర్థప్రసాద వినియోగంతో రెండవ రోజు కార్యక్రమాలు ముగిశాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.



# దాతల దాతృత్వం మరువలేనిది....





**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** ప్రజాహితం కోసం దాతృత్వం చేసే దాతలు ఎల్లప్పుడు ప్రజల మనసులలో నిలిచి ఉంటారని తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాంప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రొయ్యూరు గ్రామంలో బుధవారం విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన శివరాం ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం మీద మమకారంతో ఆసుపత్రి నిర్మాణానికి ఐదున్నర సెంట్లు స్థలాన్ని అందించిన దాతలు తోట నగేష్ – గీత దంపతులను ఆయన అభినందించారు. ఇది ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. అనంతరం దాతలు నగేష్ – గీత దంపతుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి 36 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కృషిచేసిన శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ – గీత దంపతులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నిమ్మగడ్డ ప్రభుదాస్, పిఎసిఎస్ చైర్మన్ లుక్కా రేణుకారావు, టీడీపీ నాయకులు ఉప్పులూరి గోపాలకృష్ణ, వీరంకి పరశురామ్, పాముల ప్రకాష్, చింతపల్లి వెంకటేశ్వరావు, లుక్కా నరేష్, తట్టుకూరి రమణ, లుక్కా నాగార్జున, రాంబాబు, మోటూరి అనిల్, చప్పిడి చంద్రం, మోర్ల అప్పయ్య, లుక్కా రాజశేఖర్ గ్రామస్తులు ఇంఛార్జ్ ఎంపిడిఓ పి.వెంకటేశ్వరమ్మ, వైద్యాధికారి డాక్టర్ అమీర్, కె. శ్యాంసన్ బాబు, స్వర్ణ గ్రామం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం మార్చి 4న చలో విజయవాడ







**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి 4న చలో విజయవాడ కార్యక్రమంలో ప్రతి జర్నలిస్టు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి. ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీని సంఘ సభ్యులతో కలిసి నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు హామీలు ఇస్తున్న వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చే స్తున్నాయని పేర్కొన్నారు. కూట మి స్పందించి ఎన్నికల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేర కు ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్లు ఇళ్ల స్థలం కేటాయించ డంతోపాటు ఇల్లు కూడా మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంబి నాథన్ మాట్లాడుతూ మార్చి 4న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ సెక్రటరీ మెరుగుమాల రాఘవులు,మైలవరం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు సల్మాన్, వి. సురేష్, ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అడపా శివ, చల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ మైలవరం నియోజకవర్గం నాయకులు అవుట్ బాబు, టంగుటూరి శ్రీను, దాసి ప్రతాప్, ఎస్. నాగరాజు, గుంజ నాగరాజు, పి,నరేష్, మేకల భాను, రమేష్, వేముల నాగరాజు, వంశీ, బొమ్ము గోపి, అష్రఫ్,జి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 28న గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ**

గన్నవరం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈ నెల 28 ఉదయం 09:00 గంటలకు గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఐఏఎస్ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, టెస్ట్2బిల్ట్ ప్రైవేట్ లిమిటెడ్, బంధన్ బ్యాంక్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, సంతోష్ ఆటోమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిఐఈఎల్, ఇన్నోవ్సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్(మెకానికల్, సివిల్) పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఫిబ్రవరి 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/ వెబ్సైట్లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు



ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9676708041, 9494005725 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# చల్లపల్లిలో ఘనంగా సింహాద్రి చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు

**నిరుపేద మహిళలకు చీరలు రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ**

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చల్లపల్లి మండల యూత్ నాయకులు వెనిగళ్ళ తారక జగదీష్ ఆధ్వర్యంలో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహాద్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు చల్లపల్లి ప్రధాన సెంటర్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఐదు కిలోల కేకును జడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోపిదేవి ద్వారకానాథ్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరు ఉమా, మండల మహిళా అధ్యక్షురాలు బొందలపాటి లక్ష్మీ, మండల ఎస్సీ సెల్ నాయకులు మెరుగు రమేష్, మైనార్టీ సెల్ నాయకులు నజీర్, మండల ఉపాధ్యక్షులు పాగోలు నాగ సీతారామారావు, చంద్ర చిన్నిబాబు, కొల్లూరు ముద్దు కృష్ణ తదితరులు కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సింహాద్రి చంద్రశేఖరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స




పొందుతున్న వారికి రొట్టెలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ మండల కన్వీనర్ శీరం వెంకట సత్యనారాయణ, ముతుకూరి ఏడుకొండలు, వంకాయల సురేష్, ఆకుల పాండు, విశ్వేశ్వరరావు, సిలార్,జహీర్, కొమ్ము డేవిడ్, శ్రీకాంత్, అంజిబాబు, ఎడ్ల నారాయణ, పైడిపాముల వెంకటేశ్వరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ కేకు, లడ్డూలు పంపిణీ చేశారు.

# మూలపాడులో వైఎస్ఆర్సీపీ సంస్థాగత నిర్మాణ కమిటీల సమావేశం

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మూలపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీలు ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతల వెంకటరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వస్తున్న జోగి రమేష్ కు యువకులు బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీలు ఏర్పాటు ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని, కార్యకర్తల ధైర్యం నింపే విధంగా, వారికి బాధ్యత కలిగే విధంగా కమిటీల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



చింతల భూలక్ష్మి, వైసీపీ నాయకులు గరికపా టి రాంబాబు, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల ప్రతిభ బయటకు వస్తుంది

**గన్నవరం సిఐ బి.వి.శివప్రసాద్**

**గన్నవరం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగిన ప్రతిభ గుర్తించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ దోహదపడుతుందని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి. శివప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక శ్రీ మల్లికార్జున హైస్కూల్ లో బుధవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్ పో ని సిఐ శివప్రసాద్ ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ లను సిఐ పరిశీలించి వాటి పని తీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ లు ఎంత గానో ఆకట్టుకున్నాయన్నారు. యూకేజీ నుండే సైన్స్ ఎగ్జిబిషన్ లో పలు ప్రాజెక్టులు ఏర్పాటుచేసి వాటి పనితీరు ఉపయోగాలను వివరిస్తున్న తీరు వారి ప్రతిభకు అద్దం పడుతుందన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు స్కూల్ యాజమాన్యం గత ఏడు సంవత్సరాలుగా సైన్స్ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియంత్రణకు ఎలక్ట్రానిక్స్ని ఏవిధంగా ఉపయోగించాలో తెలిపే విధంగా ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ నన్ను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. విద్యార్థులు బా



గా చదువుకొని అన్ని రంగాల్లో మంచి ప్రతిభ సాధించాలని సూచించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత మాట్లాడుతూ 2020 సంవత్సరంలో స్కూల్ కి ల్యాబ్ వచ్చిందన్నారు. 4 ప్రాజెక్టులతో మొదలు పెట్టి నేడు 150 ప్రాజెక్టులు వరకు చేసామని తెలిపారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతతో స్మార్ట్ సిటీ, స్మార్ట్ హాస్పిటల్, స్నేక్ డిటెక్టర్ అలారమ్, స్మార్ట్ బ్రిడ్జి, స్మార్ట్ వీల్ చైర్, స్మార్ట్ లైబ్రరీ, యాక్సిడెంట్ ప్రివెన్షన్ విత్ ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్, ఆటోమేటిక్ టోల్ గేట్, పెట్ ఫీడింగ్, డ్రిప్ ఇరిగేషన్, నాచురల్ ఫిడ్స్, స్మార్ట్ జీబ్రా క్రాసింగ్, వైర్ లెస్ కార్ ఛార్జింగ్ స్టేషన్, ఆటోమేటిక్ రెల్వే గేట్ వంటి పలు ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎక్స్ పో ని గన్న వరం చుట్టుపక్కల పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులతో పాటు విశ్రాంత అధ్యాపకులు గన్నె వెంకట్రావు, చిన్ని మాధవి, కొంగర మాణిక్యాలరావు, జగదీశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ ఎన్.చిన వెంకట్రాయుడు, ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించి ప్రాజెక్టులలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

## వైద్యశిబిరాలతో ఆరోగ్య ప్రమాణాలు పెంచుకోవాలి



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జూపూడి గ్రామంలో డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ప్రారంభించారు. వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా డాక్టర్లతో మాట్లాడి మెరుగైన పరీక్షలు నిర్వహించి, సరైన చికిత్స అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీటీపిఎస్ అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య ప్రమాణాలు పెంచుకోవాలని కోరారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), తెలుగుదేశం పార్టీ రెడ్డిగూడెం సీనియర్ నాయకులు విజయ్ బాబు మాజీ మార్కెట్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహ స్వామి గౌరనేని గాంధీ గౌరవేని చిన్న పిచ్చయ్య రామినేని చంటి, డాక్టర్ ఎన్టిటిపిఎస్ సిబ్బంది, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో తెగులు సోకకుండా నివారణ



**వత్సవాయి మేజర్ న్యూస్ :** మండలంలో అకాల వర్షం వలన పడిపోయిన మొక్కజొన్న పొలాలను కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు సైంటిస్టులు శివప్రసాద్, రాజశేఖర్, జగ్గయ్యపేట వ్యవసాయ సహాయక సంచాలకులు సి హెచ్ భవాని, మండల వ్యవసాయ అధికారి జి సత్యనారాయణ తో కలిసి పడిపోయిన మొక్కజొన్నలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకి వివరించడం జరిగింది. పడిపోయిన మొక్కజొన్న లో తెగులు సోకకుండా నివారణలో భాగంగా సాఫ్ (కార్బెండజిమ్+ మాంకోజెబ్) 400 గ్రాముల మందు ఎకరా పొలానికి 200 లీటర్స్ నీటిలో కలిపి పిచ్చికారి చేయాలి అని తెలియజేసారు. ఇంకా లేత వయసులో లో ఉన్న పంటలో ఎకరానికి 13:0:44 లేదా యూరియా 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి డ్రోన్ తో పిచికారి చేయవలసిందిగా చూచించారు. ఈ కార్యక్రమం లో ఏఈవో గోపి, రైతులు పాల్గొనటం జరిగింది.

## నకిలీ పాస్ పుస్తకాలతో లంక భూములు విక్రయం

**తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన సామాజిక ఉద్యమ నేత హఫీజ్ ఖాద్రీ**



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** నకిలీ పాస్ పుస్తకాలతో లంక భూములను విక్రయిస్తున్న అక్రమార్కులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమ నేత హఫీజ్ ఖాద్రీ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లుకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. మండల పరిధిలోని దాములూరులో ప్రభుత్వం పేదలకు సాగు కోసం ఇచ్చిన సర్వే నెంబర్ 129లో లంక భూములను బెంగళూరుకు చెందిన బదాబాబుకు విక్రయించేందుకు కొంతమంది బ్రోకర్లు సిద్ధమయ్యారని ఆరోపించారు. అసలు హక్కుదారులను కాదని నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి, అగ్రిమెంట్లు తయారు చేసి వాటి ద్వారా స్వలాభం పొందాలని చూస్తున్నారని చెప్పారు. లంక భూముల విషయంలో ఇంకా అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. అసలు హక్కుదారులకు న్యాయం జరిగేలా చూడాలని, దోపిడీదారులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

## అధికారులు పనితీరు వివరాలను అందజేయాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్** : జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారికి సంబంధించిన కీలక పనితీరు సూచికల వివరాలను వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో కీలక పనితీరు సూచికల(కే.పి.ఐ) పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారికి సంబం ధించిన కీలక పనితీరు సూచికలు సిద్ధం చేసి వెంటనే అందజేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఒక గూగుల్ స్ప్రెడ్ షీట్ తయారు చేశామని, అం దులో వారి వివరాలను పొందుపరచాలన్నారు. ఇదే చివరిసారిగా నివేదిక అడుగుతున్నామని ఇకపై ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నర్సింహులు, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, సిపిఓ ఉమాదేవి, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డి ఈ ఓ సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జే జ్యోతి, జిజిహెచ్ పర్యవేక్షకులు శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిరం మొదటి వార్షికోత్సవం



**మచిలీపట్నం మేజర్ న్యూస్** : మచిలీపట్నం ఈడేపల్లిలో కొలువై ఉన్న అయోధ్య రామమందిరం మొదటి వార్షికోత్స కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని మంగళ తోరణాలతో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సత్య సాయి సేవాసమితి సేవాదళ సభ్యులు ఈ సందర్భంగా నారాయణ సేవను జరిపించారు. సాయి భక్తులు లలితా సహస్ర నామము విష్ణు సహస్రనామము కాలభైరవ అష్ట కాన్ని పటించారు. ఈ కార్యక్రమంలో గౌర వెంకటేశ్వరరావు, కుమ్మరి జలా చంద్రుడు, గోపాల వెంకటేశ్వరరావు, కుమ్మరి హర్ష, గోపాల సాయిబాబు, బొంకూరి సురేష్, కుమ్మరి రామాంజనేయులు, దేవనూరు మణిబాబు, గౌర హరిబాబు, సాయి సేవాసమితి కన్వీనర్ పోతు కూచి ఆంజనేయకుమార్, వరప్రసాద్, మోహన్, వెంకటలక్ష్మి, రంగనాయకమ్మ, సుంకర గంగా మహాలక్ష్మి మొదలు సాయి భక్తులు పాల్గొన్నారు.

## మూడు రోడ్లకు ఉపాధి నిధులు మంజూరు

**మోపిదేవి మేజర్ న్యూస్** : మండల పరిధిలో మూడు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ-2.0 కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. మోపిదేవి- వెంకటాపురం ప్రధాన రహదారి 0.0 కిలోమీటర్ నుంచి 2.0 కిలోమీటర్ వరకూ రూ.48 లక్షలు, 2.0 కిలోమీటర్ నుంచి 3.9 కిలోమీటర్ వరకూ రూ.49 లక్షలు మొత్తం 3.9 కిలోమీటర్లు నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.97 లక్షలు మంజూరయ్యాయి. మోపిదేవి వద్ద జాతీయ రహదారి-216 నుంచి కొక్కిలిగడ్డ వెళ్లే ప్రధాన రహదారి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరయ్యాయి.

## మండల బిజెపి నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**పామర్రు మేజర్ న్యూస్** : భారతీయ జనతా పార్టీ పామర్రు మండల నూతన కమిటీ కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం బుధవారం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యుల నియామక పత్రాలను అందించి కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం చేయించారు కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు తాకినేని శ్రీరామ్ ఆదేశాల మేరకు మండల ఇన్చార్జి రాంబాబు మార్గదర్శకత్వంలో నూతన మండల సభ్యుల నియామక ప్రక్రియ పూర్తి చేసి వారికి అధికారిక నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పోలన అశోక్ కుమార్, ఫణి కుమార్, శేషు కుమార్ తదితర నాయకులు, బడే కేశవరావు, వై.రమేష్, రాంబాబు, డి.శివరామయ్య, శ్రీనివాస్, పలువురు పార్టీ కార్యకర్తలు హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

## 26 నుంచి కూచిపూడిలో నాట్యోత్సవాలు

**మొవ్వ మేజర్ న్యూస్:** నాట్యాచార్యుల ఇలవేల్పయిన కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కల్యాణోత్సవాలసందర్భంగా ఈనెల 26 నుంచి మార్చి4వ తేది వరకు కల్యాణోత్సవాలకు అనుబంధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుల ఒకరైన కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం తెలిపారు. వారం రోజులపాటు నిర్వహించే కూచిపూడి నృత్యకార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి కళాకారుల తరలి వస్తారని వివరించారు. అలాగే ప్రాచీన సాంప్రదాయకళైన సాంప్రదాయ హరికథలను కూడా కల్యాణోత్సవాలలో నిర్వహిస్తున్నట్లు రాదేశ్యాం పేర్కొన్నారు.

# ప్రజలతో నిరంతరం మమేకం కావాలి





**విజయవాడ మేజర్ న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సీడబ్ల్యూసీ సభ్యులు, ఏపిసీసీ పూర్వ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో సంఘటన్ సృజన్ అభియాన్ కింద నియమితులైన డీసీసీ అధ్యక్షుల మొదటి బ్యాచ్ ఉత్సాహంతో పని చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్ సమీపంలోని వికారాబాద్‌లోని హరిత రిసార్ట్స్‌లో ఏఐసీసీ శిక్షణ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ డీసీసీ అధ్యక్షులు మార్చి 2వ తేదీ వరకు శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో రుద్రరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, డీసీసీ అధ్యక్షుల పాత్ర, బాధ్యతలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రుద్రరాజు గంటసేపు ప్రసంగం ఆకట్టుకునే ప్రశ్నోత్తరాల సెషన్‌తో జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో సమకాలీన రాజకీయ పరిస్తితులు, కాంగ్రెస్ పార్టీ పాత్ర అంశంపై సుధీర్ఘంగా డీసీసీ నూతన అధ్యక్షులకు వివరించారు.

## ముగిసిన జోన్ -2 ఎంఈఓ ల రెండు రోజుల శిక్షణ

**పామర్రు మేజర్ న్యూస్ :** విద్యాశాఖ జోన్ – 2 పరిధి లోగల ఏడు జిల్లాలలోని మండల విద్యా శాఖ అధికారులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసింది. మండల పరిధిలోని ప్రగ తి విద్యాసంస్థల ప్రాంగణంలో రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన మండల విద్యాశాఖ అధికారుల సమావేశం తొలిరోజున కాకినాడ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండవ రోజు బుధవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు, ఉయ్యూరు డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారిణి ఐ.పద్మరాణిలు పాల్గొని మండల విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం జి.ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 75 రోజుల ప్రణాళికను నూరు శాతం అమలు చేయాలని, అలాగే లెక్కలు సబ్జెక్టుకు సంబంధించి చతుర్విద ప్రక్రియలు ప్రతి ఒక్కరికి వచ్చేలా చూడాలని సూచించారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ చదవడం, రాయడంతో పాటు చతుర్వద ప్రక్రియలు కూడా పూర్తిస్థాయిలో రావాలని, ఈ దిశగా మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలలను పర్యవేక్షించాలని కోరారు. అలాగే మండల విద్యాశాఖ అధికారులు తమ తమ పరిధిలోని పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు ఎక్కువగా చేరేలా చూడాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎ.భానుప్రకాష్, కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా అవతార్ మెహెర్ బాబా జయంతి ఉత్సవం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మానవునికి ముక్తిమార్గాలను ప్రభోదించిన అవతార్ మెహెర్ బాబా 132వ జయంతి ఉత్సవం బుధవారం చల్లపల్లి బాబా సెంటరులో వైభవంగా జరిగింది. తెల్లవారుజామున నగర సంకీర్తన, హారతి, ప్రత్యేక ప్రార్ధనలు, సాయంత్రం ఉయ్యాల, మహిళలచే పేరంటము, రాత్రికి పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించగా, ఐదువేల మందికి పైగా బాబా ప్రేమికులు బాబావారి ప్రేమవిందు స్వీకరించారు. చల్లపల్లి బాబాసెంటరు అధ్యక్ష కార్యదర్శులు చుండూరు మెహర్ ప్రసాద్, పత్రి వెంకట రమణారావు, ఎంపీటీసీ మేకా బంగారుబాబు, ప్రభాకరరావు తదితర ప్రముకులు పాల్గొని బాబావారికి పూజలు చేశారు. ఉపన్యాసకులు టి.ప్రసన్నకుమార్, భట్టిప్రోలు కేశవరావు, కోసూరు మురళీకృష్ణారావు, ఆర్.జయసూర్య, మద్దాలి దుర్గాప్రసాద్, కిలారు నాగార్జున, వురిమి రమేష్, సిహెచ్. మెహెర్ ప్రసాద్లు బాబా సందేశాలపై ప్రసంగించారు. మెహెర్ నృత్యనికేతన్ చిన్నారులు మాస్టర్ దాలిపర్తి మెహెర్ ఆధ్వర్యంలో నృత్యప్రదర్శనలు చేశారు.

## కృష్ణబాయమ్మకు ఘన నివాళులు

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడేపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్, టీడీపీ అధ్యక్షులు యార్లగడ్డ వీరభద్రరావు మాతృమూర్తి, యార్లగడ్డ కృష్ణబాయమ్మ ఇటీవల మరణించగా సంస్మరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా కృష్ణబాయమ్మ చిత్రపటానికి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, తెదేపా సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, కోనేరు బలరాం, మాజీ డిసి చైర్మన్ సూరపనేని శివరామ ప్రసాద్, వేమూరి వెంకయ్య, సూరపనేని వెంకట్రావు, గద్దె రమేష్, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల సమావేశం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలంలో కొత్త గా పోలింగ్ కేం ద్రాలు ఏర్పాటుచేసే అంశమై రాజకీయ పార్టీల అభిప్రాయం కోరుతూ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయపార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలో పోలిం గ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో మరో పోలింగ్ కేంద్రాన్ని హైస్కూల్లో ఏర్పాటుచేసే అంశం అధికారులు పరిశీలిస్తున్నారు. అలాగే లక్ష్మీపురంలోనూ కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు ప్రతి పాదన ఉంది. ఈ విషయమై ఇన్చార్జి తహసీల్దార్ శ్రీలత పార్టీల నాయకుల అభిప్రాయాలు తీసుకున్నారు. చింతలమడ కాపుటూరులోని పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సమయంలో రెండు వర్గాల నడుమ ఘర్షణ జరిగి శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమవుతోందనీ, దళితవాడలో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టుపార్టీ నేతలు విజ్ఞప్తిచేశారు. అలాగే గంగులవారిపాలెం, సన్ఫవర్ కాలనీ ఓటర్లు దూరాన ఉన్న పడమరవీధిలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సివస్తోందని, గంగులవారిపాలెం పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయియాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్బాబు, సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సీఐటీయూ కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ నేతత మీర్ రిజ్వాన్, జనసేన నేత చోడగం విమల్ కృష్ణ, వైసీపీ నేతలు బొందలపాటి లక్ష్మి, మేరుగు రమేష్ పాల్గొన్నారు.

## మత్స్యకారుల ప్రతినిధికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రానున్న రాజ్యసభ ఎన్నికల్లో మత్స్యకారుల ప్రతినిధికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు ఓ ప్రకటనలో కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ స్థాయిలో మత్స్యపరిశ్రమ పై వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ తీసుకొస్తున్న అనేక సంస్కరణల నేపథ్యంలో భారతదేశంలో మత్స్య పరిశ్రమ ఎదుర్కుంటున్న అనేక సవాళ్లను అంతర్జాతీయ వేదికల మీద భారతదేశం తరుపున వాదనలు బలంగా వినిపించడంతో పాటు మత్స్య పరిశ్రమ ప్రగతికి, మత్స్యకారుల సంక్షేమానికి తగిన సూచనలు,సలహాలు ఇచ్చేందుకు వీలుగా మత్స్యకారుల సంక్షేమ సంఘాల ప్రతినిధి అర్జిల్లి దాస్‌ను రాజ్యసభకు పంపించాలన్నారు. ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో మత్స్యపరిశ్రమ పై వివిధ దేశాల్లో నిర్వహించిన 24 సెమీనార్లకు భారతదేశం తరుపున హాజరైన ప్రతినిధి బృందంలో ఆర్జిల్లి దాస్ ముఖ్యులన్నారు. దేశంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు మత్స్యశాఖ అనుబంధ సంస్థల అధికారులతో చైతన్య సదస్సులు, నిర్వహిస్తూ తన పూర్తి కాలపు జీవితాన్ని మత్స్యకారుల సంక్షేమం కోసమే హెచ్చేస్తున్న అర్జిల్లి దాస్ లాంటి సామాజిక సేవా వేత్త రాజ్యసభలో ఉండాల్సిన అవసరం ఉందని లకనం నాగాంజనేయులు తెలిపారు. త్వరలో ఈ విషయమై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కలిసి విన్నవించ నున్నట్లు ఆయన తెలిపారు.

# మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారమే..



ఎస్.ఐ సి.హెచ్.సురేష్




**మొవ్వ మేజర్ న్యూస్:** మత్తు పదార్థాలకు బానిసైతే యువత భవిష్యత్తు అంధకారమేననికూచిపూడి ఎస్.ఐ సి.హెచ్.సురేష్ విద్యార్థిని,విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రమైన మొవ్వ పీఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మత్తు పదార్థాలు- వాటి వినియోగం వల్ల వచ్చు అనర్థాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో కూచిపూడి ఎస్సై సురేష్ మాట్లాడుతూ సరదా కోసం అని అలవాటు చేసుకున్న మత్తు పదార్థాల వినియోగం తరువాత వ్యసనంగా మారి జీవితాలను ఎలా చిత్తు చేస్తాయన్నారు. మత్తుకు లొంగిపోయి, చదువును పక్కన పెడితే భవిష్యత్ అంతా అంధకారం అవుతుందన్నారు. ఎంతో విలువైన ఆరోగ్యం దెబ్బతీసి, ఏపనిలోను నిలకడ లేకుండా చేస్తాయని, వ్యసనాల బారిన పడిన వారిని చుట్టూ ఉన్న సమాజమే కాదు సొంత కుటుంబ సభ్యులకు కూడా గౌరవం ఇవ్వరని, ఎంతో ఉన్నత స్థానానికి చేరుకొని అందరి మన్న నలు పొందాల్సిన యువత మత్తు పదార్థాలకు బానిసై, వాటి కొనుగోలుకు డబ్బులు లేక దొంగతనాలు, దోపిడీలు చేసి జైలుకి వెళ్లాల్సి వస్తుందన్నారు. మత్తులో క్షణికావేశానికి లోనై విచక్షణారహితంగా దాడులకి పాల్పడే పరిస్థితులు ఏర్పడుతాయని, ఎంతో విలువైన విద్యార్థి జీవితాన్ని మత్తు పదార్థాలకు అంకితం చేయకుండా, ఒక మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేస్తూ కన్న తల్లిదండ్రులకు,కన్న ఊరికి, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు గొప్ప పేరు తెచ్చిపెట్టి, సమాజంలో ఆదర్శనీయులుగా నిలవాలని ఎస్ ఐ సురేష్ విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. ఉమాశ్రీ, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కోసం హర్ ఘర్ సె ఎక్ సైనిక్



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** బాధ్యత పనిచేస్తున్న ఒక సంస్థ హర్ ఘర్ సె ఎక్ సైనిక్ పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు హెచ్ ఫౌండేషన్ సంస్థ కో చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ మొగులూరు ఎలిజిబెత్ రాణి. బుధవారం నాడు ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో జానెట్ కళాశాలలో సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఆర్ ఐ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ 2003 సంవత్సరంలో సామాజిక బాధ్యత పనిచరణ లక్ష్యంతో ప్రజాబద్ధత పౌర బాధ్యత సమాజ శ్రేయస్సు కొరకు హెచ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, రహదారుల వినియోగం వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంకల్పంతో గ్రామాలలో సైతం అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక బాధ్యత గల పౌరుడు ముందుకు వస్తేడ ప్రతి పౌరుడు ఒక సైనికుడిలా రోడ్డు భద్రతను కాపాడితేడ ప్రమాదాలు తగ్గడం ఖాయం. ఇదే మా హెచ్ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు.సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలలో అవగాహన కల్పించడానికి ఒక చక్కని కార్యక్రమం చేస్తున్న హెచ్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఒక చక్కని కార్యక్రమం చేస్తున్నారని వీరికి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని కోరారు.

## ఘనంగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. షిర్డీసాయి అన్న ప్రసాదం సంస్థ ద్వారా పేదలు, బిక్షగాళ్లకు భోజన ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, దివి కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజవాడ ధన సురేష్, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృధ్వీరాజ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి కొండవీటి రాంప్రసాద్, ముడిమి అయ్యప్ప, రామకోటిపురం ఉప సర్పంచ్ బొప్పన పవన్ కుమార్, మోదుమూడి మాజీ సర్పంచ్ బచ్చు వెంకటేశ్వరరావు, చందు వెంకటేశ్వరరావు, శ్రీహరి, బొప్పన సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బుధవారం ఉదయం పంజా సెం టర్, జండా చెట్టు సెంటర్, వన్ టౌన్‌లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హలీం స్టాల్స్ పెట్టుకున్న వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. కచ్చితంగా అందరూ సాండ్ బకెట్స్, వాటర్ డ్రమ్ములు, ఫైర్ ఎక్స టింగుషేర్స్, పెట్టుకోవాలని, అగ్నిమాపక చర్యలు కచ్చితంగా పాటించాలని అక్కడున్న వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేయాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల మండలంలో ఇంటి పనులు 74% పంచాయతీ కార్యదర్శులు వసూలు చేశారని ఇంచార్జ్ ఇంచార్జ్ ఎంపీడీవో కే వెంకటేశ్వరరావు బుధవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేసిన పంచాయతీలు వి. రుద్రవరం, మల్లాయి చిట్టూరు, గోగినేనిపాలెం, అచ్చంపాలెం, పూషడం, ఉన్నాయన్నారు. నాన్ టాక్స్ బిల్స్ చేపల చెరువులు, పచ్చగడ్డి పాటలు, టవర్స్ బిల్లులు, లైసెన్స్ పన్నులు, ఆసీల పాటలు పన్నులు వసూలు చేయాలని తెలిపారు. అలాగే మిగతా పంచాయతీలు ఈ నెలాఖరులోపు నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని పై అధికారుల సూచనల ఇవ్వడంతో పంచాయితీ కార్యదర్శులు నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో కే. వెంకటేశ్వరరావు తెలిపారు...

## దివిసీమ అభివృద్ధి పై స్వర్గీయ మండలి ప్రత్యేక శ్రద్ధ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ అభివృద్ధికి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ వహించారని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. బుధవారం స్థానిక వంతెన సెంటర్లో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా స్వర్గీయ ఎంవి కృష్ణారావు విగ్రహానికి నారాయణరావు, మండలి వెంకట్రామ్, నాగాయలంక మండల జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, టీ.కొత్తపాలెం గ్రామ కూటమి నాయకులు వేములమడ హరిప్రసాద్, బండ్రెడ్డి వెంకట శేషగిరి రావు, భోగాది కరుణాకర్, తోట బుజ్జి, రేమాల నరసింహారావు, అద్దంకి లింగయ్య, అల్లపర్తి మోహన్ లాల్, తోట బుజ్జి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, ఈ ప్రాంత పురోగతిలో కృష్ణారావు పాత్ర మరువలేనిది అన్నారు. వారి సేవలు స్మరించుకుంటూ దివిసీమ ప్రజలు ఏడాది పొడవునా శత జయంతి జరుపుకోవటం విశేషం అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు కూటమి నాయకులు, మండలి అభిమానులు పాల్గొన్నారు.

## పరీక్షలకు ఒక గంట ముందే హాజరు కావాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృష్ణారావు పాలెం గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, ఐఐటీ, నీట్ ప్రవేశము కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు హాల్ టికెట్లు ఆన్లైన్ లో అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ కే సిద్దయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు మార్చి ఒకటిన ఐదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు జరుగుతాయి అన్నారు. ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు మధ్యాహ్నం 12 గంటల నుండి 1:30 నిమిషములు వరకు పరీక్షలు జరుగుతాయి అన్నారు. నీట్, ఐఐటి రాసే విద్యార్థులకు పరీక్ష 3 మూడు గంటల నుండి 4:30 వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రమునకు ఒక గంట ముందే చేరుకుని రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. 6,7,8,9,10, తరగతులకు పరీక్ష రాసే విద్యార్థుల యొక్క పరీక్ష తేదీని మార్చి 3 న జరగవలసిన పరీక్షను మార్చి 8న జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షా సమయము 6,7 తరగతులకు ఉదయం 10 నుండి 11:30 గంటల వరకు 8 9 10 తరగతులకు రెండు గంటల నుండి మూడున్నర గంటల వరకు పరీక్షలు జరుగుతాయి అన్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వారి యొక్క ఆధార్ కార్డు, హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

## గురుకుల ప్రవేశానికి మార్చి 1న ప్రవేశపరీక్షలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలోని డా. బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, జనరల్ ఇంటర్మీడియట్, ఐఐటి..నీట్ ప్రవేశ పరీక్షకు మార్చి ఒకటవ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కె. విజయలక్ష్మి తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం గం. 9:30 నుండి 11 గంటల వరకు జరుగుతుందనీ, విద్యార్థినిలు ఉదయం 8 గంటలకు పరీక్షా కేంద్రానికి రావాలన్నారు. ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష 12 గంటల నుంచీ గం.1.30వరకు జరుగుతుందనీ 11 గం టలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఇంటర్మీడియియట్ ఐఐటి..నీట్ ప్రవేశ పరీక్షకు మధ్యాహ్నం రెండు గంటలకు పరీక్షా కేంద్రానికి రావాలనీ, మూడు గంటల నుంచి నాలుగున్నర వరకు జరుగుతుం దన్నారు. 6,7,8,9 ఈ నాలుగు తరగతుల ప్రవేశ పరీక్ష మార్చి రెండవ తేదీ నుంచి 8వ తేదీకి పరీక్ష తేదీ మార్చారనీ, తల్లిదండ్రులు, బాలికలు ఈ మార్పును గమనించాల్సిందిగా కోరారు. పరీక్షకు వచ్చేవారు హాల్ టికెట్, ఆధార్కార్డు, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తీసుకురావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## వెబ్ డెవలపర్ కోర్సుకి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకోండి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, విజయవాడలో ఉన్నటువంటి స్కిల్ హబ్‌లో ఇంటర్మీడియేట్, డిప్లొమా, ఏదైనా డిగ్రీ అర్హత కల్గిన అభ్యర్థులకు వెబ్ డెవలపర్ కోర్సులో ప్రత్యేకంగా 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వబడును అని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ సారథి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సి. మధుభూషణ్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు తెలియచేశారు. వెబ్ డెవలపర్ కోర్సుకి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థలలో ఉద్యోగావకాశాలు కల్పించబడతాయని తెలిపారు. కావున ఆసక్తి కల్గిన నిరుద్యోగ యువత 28-02-2026 లోపు నమోదు చేసుకోవలసిందిగా, కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద సర్టిఫికేట్ అందజేస్తామని చెప్పారు. వెబ్ డెవలపర్ కోర్సు ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్‌తో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, విజయవాడలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రాదించవొచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు: 9985759304, 6305004318 నంబర్లను సంప్రదించగలరు.

## గురుకులాల్లో మిగిలి ఉన్న సిట్లకు ప్రవేశ పరీక్ష

**విజయవాడ, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 02.03.2026 జరగవలసిన 6వ తరగతి నుండీ 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సిట్లకు ప్రవేశ పరీక్ష. 08.03.2026 తేదీకు కొన్ని అనివార్య కారణల వలన మార్చ బడినది విద్యార్థులు గమనించ గలరు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశా లల్లోని 6, 7, 8, 9, 10 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీ కోసం మార్చి 8న ప్రవేశ పరీక్ష నిర్వహించను న్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల గురుకుల విద్యాలయాల సమన్వఅధికారి అంగడి మురళీ కృష్ణ ఒక ప్రకట నలో పేర్కొన్నారు. 5 వ, ఇంటర్మీడియేట్ ప్రవేశ పరీక్ష యధావిధిగా 1/3/2026 నిర్ణీత సమయానికే జరుగుతుందని. అప్లై చేసిన అభ్యర్థులు హాల్ టికెట్ డౌన్ https://apbragcet.apcfss.in/ లింక్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే కేం ద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# ఐలాపురం వెంకయ్య జీవనం నేటి యువతకు రోల్ మోడల్



## సంస్కరణ సభలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాలివాహనుల సంక్షే మం, అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్సీ దివంగత నేత ఐలాపురం వెంకయ్య ఎంతో శ్రమించారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఐలాపురం వెంకయ్య సంస్కరణ సభను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముందుగా ఐలాపురం వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐలాపురం వెంకయ్య లేని లోటు తీర్చలేమని వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతమైన వ్యక్తిత్వం ఐలాపురం వెంకయ్యది అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ ఆప్యాయంగా అందరినీ పలకరించే వారని తెలిపారు. ఎప్పుడూ వినయంగా ఉండేవారురని కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి అని ఆయన నేటి యువతకు ఒక రోల్ మోడల్ అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి వెంకయ్య ఎంతగానో తోడ్పడ్డారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్నవారు ఎలా ప్రవర్తించాలి, విమర్శలు ఉన్నా సరే శత్రుత్వం లేకుండా ఎలా మెలగాలి అనే దానికి ఆయన ఒక నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజమహేంద్ర వరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ, ఐలాపురం వెంకయ్య మన మధ్యలో లేరనే విష యం జీర్ణించుకోవడం కొంచెం కష్టం అన్నారు. 95ఏళ్ల వెంకయ్య జీవన ప్రస్థానాన్ని మనమం దరం కూడా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండటం ఆయనను చూసి నేర్చుకోవాలన్నారు. అభిమానంతో తనను "అమ్మాయ్" అని పిలిచేవారని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, ప్రముఖ సినీ నటుడు సుమన్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, గద్దె రామ్మోహన్, పలువురు రాజకీయ నేతలు, ఐలాపురం వెంకయ్య కుటుంబ సభ్యులు ఐలాపురం రాజా, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, మిత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ ఛైర్మన్లు, వ్యాపార ప్రముఖులు తదితరులు పాల్గొని ఐలాపురం వెంకయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

# ఉద్యమి సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి




## జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ నరేష్

**పామర్రు మేజర్ న్యూస్ :** జనసైనికులకు, వీరమహిళలకు అండగా నిలిచేందుకు, వారి జీవితాలకు, కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో, వారిని కొత్తతరం నాయకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ పేర్కొన్నారు. పామర్రు జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఉద్యమి సభ్యత్వ సాధకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి మార్చి 10వ తేదీ వరకు జనసేన పార్టీ క్రియశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. కేవలం 400 రూపాయలు సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని, అంతేకాక నాయకత్వ అవకాశాలు కూడా ఈ ఉద్యమ సభ్యత్వం కల్పిస్తుందన్నారు. కావున జనసేన పార్టీ కార్యకర్తలు, వీరమహిళలు అందరూ సభ్యత్వం తీసుకుని ఈ కార్యక్రమంని విజయవంతం చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో యువతను జనసేన సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండల అధ్యక్షుడు గుంప గంగాధరరావు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, మొవ్వ మండల అధ్యక్షులు చలమలశెట్టి శ్రీనివాసరావు, పెదపారుపూడి మండలం నాయకులు పోలిశెట్టి సురేష్, పలువురు పిఎసిఎస్ చైర్మన్ లు, నాయకులు అంబటి రాజ్యలక్ష్మి,. బర్మా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నహస్తమే జీవితానికి ఆశాకిరణం..

## దివ్యాంగుని సంకల్పానికి కలెక్టర్ లక్ష్మీశ భరోసా !

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రతికూల పరిస్థితులు మనిషిని వెనక్కి నెట్టవచ్చు ! కానీ, ధైర్యం, పట్టుదల ఉంటే అదే పరిస్థితులు విజయానికి పునాది కావచ్చు అనే మాటకు ప్రత్యక్ష నిదర్శనం విజయవాడ బోస్‌నగర్ కండ్రికకు చెందిన ఎం. మల్లికార్జున నాయుడుస్వామి. దివ్యాంగుడైనప్పటికీ జీవితంపై నమ్మకం కోల్పోకుండా స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నారు. చిన్న స్టీల్ దుకాణం ప్రారంభించి, కష్టపడి పనిచేస్తూ బతుకు బండిని లాగిస్తున్నారు. ప్రతిరోజు తన శారీరక ఇబ్బందులను జయిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆత్మగౌరవంతో జీవించాలనే ఆయన తపన చుట్టుపక్కల వారికి స్ఫూర్తిగా నిలుస్తోంది. తన వ్యాపారాన్ని మరింత విస్తరించి, స్థిరమైన ఆదాయ వనరుగా మార్చుకోవాలనే లక్ష్యంతో రూ. 5 లక్షల రుణం మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో తీసుకున్న ముద్రా రుణాన్ని పూర్తిగా చెల్లించానని, ప్రస్తుతం ఎలాంటి బకాయిలు లేవని వివరించారు. బ్యాంకు రుణం అందితే తన దుకాణాన్ని అభివృద్ధి చేసి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. మల్లికార్జున నాయుడు చూపిస్తున్న ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి



పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు. "జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే మీ సంకల్పం అభినందనీయం. అవసరమైన విధంగా చేయూత అందించేలా చర్యలు తీసుకుంటాం" అని భరోసా ఇచ్చారు. సమాజంలో అవకాశాల కోసం ఎదురు చూడకుండా, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలనే సందేశాన్ని మల్లికార్జున నాయుడుస్వామి జీవితం ఇస్తోంది. ఆపన్నహస్తం అందితే ఆయన కలలు కచ్చితంగా నిజమవుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.



## మార్చి 10న కొనుగోలు, అమ్మకం దారుల సమ్మేళనం

### కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** వచ్చే మార్చి నెల 10 వ తేదీన కొనుగోలుదారులు – అమ్మకందారుల సమ్మేళనం నిర్వహణకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ పెనమలూరు మండలంలోని కానూరులో గల విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి అక్కడి ఆడిటోరియంలో కొనుగోలుదారులు – అమ్మకం దారుల సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మార్చి నెల 10వ తేదీన కొనుగోలుదారులు – అమ్మకముదారుల సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని 200 మంది వ్యాపారవేత్తలు వారికి సంబంధించిన వివిధ రకాల ఆహార ఉత్పత్తులు, వస్త్రాలతో ఈ సమ్మేళనంలో ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తారన్నారు. అలాగే 100 మంది దాకా కొనుగోలుదారులు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్నారని వారంతా మన జిల్లాలోని వివిధ రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు మార్కెటింగ్ సౌకర్యాన్ని అనుసంధానం చేస్తున్నామన్నారు. తద్వారా జిల్లాలోని వివిధ రకాల ఉత్పత్తులకు మంచి డిమాండ్ పెరిగి జిల్లాకు చెందిన వ్యాపారవేత్తలు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. సమ్మేళనంలో పాల్గొనే వారికి మంచినీరు తదితర వసతులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సజావుగా సమకూర్చాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ జి కల్పన, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఉయ్యూరు ఆర్డిఓ బివిఎస్ హేలా షారోన్, డిఐసి జిఎం వెంకటరావు ఏపీఐఐసీ జెడ్.ఎమ్. బాబ్జి, జిల్లా ఉద్యాన అధికారి జే.జ్యోతి అధికారులు పాల్గొన్నారు.

## సూర్యఘర్‌తో సేవ్ ఎనర్జీ.. సేవ్ మనీ

### పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** ఇంధనాన్ని వృధా చేస్తే డబ్బును వృధా చేసినట్లేనని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరిగి సేవ్ ఎనర్జీ – సేవ్ మనీ నినాదాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ ఇంధన పొదుపును పాటించాలని, అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. పీఎం సూర్యఘర్ ద్వారా రాయితీతో ఏర్పాటుచేసుకున్న సౌర విద్యుదుత్పత్తి వ్యవస్థ ద్వారా వినియోగించుకోగా అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు ప్రభుత్వం నుంచి తిరిగి డబ్బు పొందేందుకు వీలుందన్నారు. ఇంధన పొదుపును ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని.. సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకర పర్యావరణాన్ని భావితరాలకు బహుమతిగా అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకటట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999